# కృతఘ్నుడు

రచన :
శ్రీ పూలతోట చెంగారెడ్డి

నేడు వెంకటాచలం మద్రాసుకంతా అంత గొప్ప డాక్టరనిపించుకొన్నాడంటె; అనేక చోట్లనుండి రోగులు అతనికొఱకు వస్తున్నారంటె; గాంధీమహాత్ముని పేరు మోస్తరు వెంకటాచలము పేరు మద్రాసంతా ప్రాకిపోయిన దంటె; ఇంతకి అతడు ఏల అల అయ్యాడంటె, కారనము లక్ష్మమ్మ అనే వ్రాయాలి.

ఇఱువది సంవత్సరాలకు మునుపు లక్ష్మమ్మ భర్తతో సహా కాశికెళ్ళింది సంతానము కోసము. గుడికి ఫర్లాంగుదూరములో నూఱేండ్ల బాలుడు అమ్మా... అమ్మా... కానీ ఇవ్వండి; బాబు... బాబు... కానీ ఇవ్వండి అంటు తీర్థయాత్రికులను అడుగుతూ ఉంటె లక్ష్మి నారాయనా అని పిలిచింది. ఆశతో వాడు పరిగెత్తూవచ్చాడని ఆ బాలుని మొహముచూసి గొప్పింటి పిల్లోడేమోనని మీదేవూరు అని ప్రశ్న వేసిందని... వాడు తెలియదన్నాడని... మీ అమ్మ నాన్న... ఎక్కడున్నారని... చచ్చిపోయినారని... మూడేండ్లకంత ఇంత చక్కగా మాట్లాడుతున్న బాలుని లక్ష్మమ్మ భర్త రామయ్య చూసి నీవారు ఎవరు లేరా అన్నాడని ...లేరన్నట్లు తల తిప్పాడని... మతోవస్తావా... వస్తానని ఉత్సాహముతో అన్నాడని—ఏ పని చేస్తావని పశ్నిస్తే... చదువుకోవాలని ఇష్టంగాఉంది ... లక్ష్మి ఈడురావడము ఇష్టమేనా .. ఇష్టరున్నటు కళ్ళతో చెప్పిందని లక్ష్మమ్మ చనిపోయేముందు నాతో అన్నది. నేను కాశీలో జరిగిన ఈ సంఘటన కళ్ళారచూడలేదు; కావున నే "అని"; "అని" అంటూ ఉపయోగిస్తూ వచ్చాను.

రామయ్య ఆదర్శాభిప్రాయాలు కలవాడవంటచే; ఆ బాలుని ఇంకోసారి చూసి; ఆ ముచ్చటైన మాటలు విని; ఆ బాలుని ఆశయాలు తెలుసుకొని వీడెందుకు గొప్పవాడు కాకూడదు అని... ఇంకెన్నో విదాలయోచించి స్వగ్రామము పాకాలకు పిల్చుకొచ్చాడు.

"వెంకటాచలం" అని ముచ్చటగా ఆ బాలునకు పేరుపెట్టి ఆ దంపతులు అల్లారు ముద్దుగా పెంచుకోసాగారు... ఏమమ్మా లక్ష్మమ్మ బిడ్డలకోసము కాశికెల్ల బిడ్డనె పట్టుకొచ్చేదావంటె... అంత ఆ ఈశ్వరానుగ్రహము అనేది మా బిడ్డ దత్తుకివ్వడానికి తయారుగా ఉంటె కాశికెల్లి ముష్ఠివాన్ని పట్టుకొచ్చారని కొందరు బంధువులు మూతి విరుచుకొన్నారు.

ఐదేండ్లు నిండడంతోటె వెంకటాచలాన్ని బళ్లోవేశారు. అతని బుద్దికి ఎలిమెంట్రీ స్కూల్ ఉపాధ్యాయులంతా అచ్చెర వొందారు. పెంపుడు దంపతుల సంతోషానికి మేరేలేదు ఈలానె పదునారు సంవత్సరాలకంతా ఫస్టుమార్కులతో చిత్తూరు బోర్డు హైస్కూల్ నందు S. S. L. C. కృతార్థుడయ్యాడు.

నిన్న బాగున్న మనిషి నేడు లేడన్నట్లు రామయ్య హటాల్ మరణంకు గురి అయ్యాడు. లక్ష్మమ్మ పాతిక లక్ష రూపాయిలకు అధికారిని అయింది అంత, ఆస్తిని చూసుకోవడము ఆమెకు కష్టంగా ఉండేది. ఏంరా నాయనా 'వెంకా!' ఈ ఆస్తిని నేను మోయలేను. నీవేమో మద్రాసులో ఉంటావు నాకీడ ప్రొద్దుపోవడము లేదు అంటె... నాకు ఆలానె ఉందమ్మ... అయినా చదువుకోవాలన్న ఆశక్తి ఎక్కువగా ఉందమ్మా...

నీకు చదువెందుకు; ఉన్న ఈ ఆస్తితో, చదువుకొన్న చదువుతో కాలిమీద కాలేసుకొని ఉండచ్చుగా అంటె... వర్షవొస్తే సరిపోయింది; లేకపోతె పొస్తు మన రాయలసీమలో... నా అన్నమాట మర్చిపోయావా అమ్మా ఎంత ఆస్తిఉండి ప్రయోజనము లేదని; చదువుంటె ఏ బెంగాలేదని చెప్పేవాడు కదమ్మా... నేను M. B. B. S. చదవాలని నాన్న ఎంతో ఉబలాటపడేవారు కదమ్మా. అని వెంకటాచలము చెప్పేవాడు. ఈలా నెలలకు వచ్చినప్పుడంతా; చదువు చాలని లక్ష్మి; చదవాలని వెంకటాచలమకు చర్చగురుదుతూ ఉండేది.

ఏది ఏల అయితే ఏంగాని వెంకటాచలము మొదటి తరగతి అందు మద్రాసు పచ్చిఅప్ప కాలేజి యందు ఇంటర్ సెకండు గ్రూపులో నెగ్గాడు. మెడికలు కాలేజలో సునాయాసంగా సీటు దొరికింది వెంకటాచలం మెడికల్ కాలేజిలో చేరడంతోటి మన కథా

నాయకునియందు నూతన జీవితము ఏర్పడ్డది. మునుపు వలె జుబ్బాపంచె వేయడంలేదు సూట్ వేస్తున్నాడు. దేవునివద్ద పూలన్న తప్పతుందేమోగాని అతని నోట్లో మాత్రము సిగరేటు తప్పదు. ఎన్ని సిగరేట్లు త్రాగుతున్న; ప్రతి సినిమాకు వెల్లుతున్నా; రెండుమారులు వేశ్యాగృహాలకు; వెల్లిన మొదటి సంవత్సరము ఎక్కువ మార్కులతోనె నెగ్గాడు.

వెంకటాచలం మద్రాసులో ఎప్పుడేమిచేస్తున్నా లక్ష్మమ్మకు ఎవరిమూలానన్న తప్పక తెలుస్తుండేది. రెండు మారులు వెంకటు వేశ్యాగృహాలు కెల్లాడని తెలియుటలోనె ఆ విధవ ఏలావిచారించిందో ఇచ్చట తెలపలేను, శెలవుల్లో వెంకటు పాకాలకు వచ్చినప్పుడు నీవు నీదురభ్యాసాలు మానుతానని ప్రయాణము చెయ్యి అని కన్నిటితో అంది లక్ష్మమ్మ. ఆ కన్నీరు యువకుని హృదయాన్ని కరిగించి ఉంటుందనుకొంటా. వెంటనే అతను ఆమె కాళ్ళపైబడి నేనిక ఎట్టి దురభ్యాసాలు చేయను తల్లీ అని ఏడ్చాడు అతని కన్నీరు లక్ష్మి పాదాలు కడిగింది.

వెంకటాచలము డాక్టరు కోర్సు రెండో ఏడు చదువుతున్నాడు. రూముమార్చాడు; స్నేహితులను వీడాడు; సిగరేట్లు విడిచాడు. వేశ్యలను అసహ్యించుకొన్నాడు. ఇప్పుడతను ఉంటున్న కొత్త రూమ్ ఎదురు సీతారాం అనె హైకోర్టు అడ్వకేటు ఉన్నాడు. అతనికు సంతానము లేదు అన్నకూతురు పెంచుకుంటున్నాడు ఆమెగారి పేరు నళిని. ఆమెగారు అంత అందగతె కాదనడానికి వీలులేదు. ఆమెను గూర్చి కొందరు ఒక విధంగా చెప్పుకుంటుంటారు. దానిని వ్రాయక పోవడము రచయిత తప్పకాదు. యే విషయంగాని పూర్తిగా నిజమని తెలిసిన తర్వాత వ్రాయాలిగాని త్రోవన పోయేవారి మాటలువిని అవిమీవ తెలిపి; మిమ్ము నొప్పించడము భావ్యముకాదు వెంకటాచలం; నళిని ప్రణయం ఘట్టం యేలా మొదలు పెట్టబడిందో నేను చూడలేదు. కంటి చికిత్సకొరకు నేను మద్రాసు కెళ్లి ఉన్నప్పుడు వారిద్దరు యేకాంతంగా కబ్బుకొవడము మాత్రము చూసాను.

ఇప్పుడు వెంకటాచలంలో అనేక మార్పులు కలిగాయి. M. B. S. S. డిగ్రీ చేతికొచ్చింది. పదివేల రొక్కము బంగళా; కారుతో; వచ్చిన నళిని గారిని భార్యగా స్వీకరించాడు.

యింతవరకు క్షేమముగానె జరిగింది. ఇంతకు ఒక విషయు యేమిటంటె లక్ష్మి వున్న ఆస్తినంత వెంకటాచలముకు దర్జాగా హెచ్చించి ప్రస్తుతము నలబై రూపాయిలు అద్దెగొచ్చె యిల్లు పూరి గుడిసె మిగిల్చుకొంది.

వెంకటాచలము "నర్సింగ్ హోమ్" మద్రాసులో తెరచి చురుకైన వాడగుటచే బాగా డబ్బు గడుస్తున్నాడు. లక్ష్మమ్మకు దమ్మిడీ పంపి ఎరగడు; కార్డు ముక్క న్నావ్రాయటము లేదు. అయిన లక్ష్మమ్మ యేవో పెద్దపని వున్నట్లు నాచేత వారానికి రెండు ఉత్తరాలన్న రాయించి డాక్టరుకు పంపుతుండేది.


## బహిష్టు

"దేవీ మాత్రలు" (Registered by the Central Drugs Laboratory Govt. of India under No. CDL/688) ఏ కారణమువల్లనైనను, ఎన్ని నెలలుగానైనను ఆగిన బహిష్టును అతిశీఘ్రముగాను గ్యారంటీగాను అతిసులభముగాను వెంటనే జారీచేయును. వేనకువేలు ప్రశంసాపత్రములు పొందిన గ్యారంటీగల దివ్య ఔషధము. నకలి మందులను వాడి మోసపోకుడు. ధర (Ordinary) రు. 8-8-0. (Special) కొన్ని నెలలుగా ఆగినవాటికి రు. 10-8-0. వి. పి. పి. ప్రత్యేకము.

## గర్భనిరోధం

"స్పెక్ పిల్సు" (Regd No. 266) సంతానము కోరనివారు 12 రోజులు సేవించిన శాశ్వతముగా 6 సం॥ లకు గర్భము కలుగదు. బహిష్టు మామూలుగా ఔతూవుంటారు. వేనకువేలు ప్రశంసాపత్రములు పొందిన గ్యారంటీగల ఔషధము. ధర రు. 12-0-0. వి. పి. పి. ప్రత్యేకము.

**SEENU & COMPANY**

POST BOX NO. 1638 ( ) MADRAS-1

బ్రాంచి సింగపూరు. : : ఏజంట్సు: కొలంబో.

రిప్లైకార్డు రాయించింది, రిజిష్టర్ చేయించింది కాని వెంకటాచలమునుండి బదులు మాత్రము రాలేదు. నేనె మద్రాసుకొస్తానని లక్ష్మి జాబు వ్రాసితే ఇచ్చట ఆరోగ్యము సరిపడదు అచ్చటనే ఉండు అని జాబుమాత్రము డాక్టరు వద్దనుండి వచ్చింది.

లక్ష్మమ్మ టైఫాయిడ్ జరంతో బాధపడ్తూఉంది ఆమెను కన్నతల్లిలా పదునైదు దినాలు ఆమెదగ్గరేఉండి ఆమెకు సపర్యలు చేసింది నాభార్యయే! పదునైదు దినాలలో వెంకొటాచలంకు ఐదు టెలిగ్రాములిచ్చాను ఒకదానికి బదులు... సూన్నా. పదుమూడో దినము నిన్ను మీ అమ్మ కలువరిస్తూఉంది ఆఖరు ఘడియల లోనన్నా ఆమెకు కనపడు అని టెలిగ్రాము యిస్తే దానికి బదులు రాలేదు; మనిషి రాలేదు. మరనావస్తలోనున్న తల్లిని చూడడానికన్న రాలేదు ఆ వెంకడు అని ఇరుగు పొరుగు తలోమాట అనుకొన్నారు. పదునైదో దినము మీ తల్లి చనిపోయింది తలకొరివి పెట్టడానికైన రా అని టలిగ్రాముకు బదులు నేను ఆమెకు సొంత బిడ్డనుగాదు. కులాలు వేరే యేయో! నీవు ఇన్నిదినాలు ఆమెకుచేసిన సేవకు తేంక్సు అని బదులు వ్రాశాడు అకృతఘ్నుడు. వెంకటాచలము ఇచ్చిన బదులు నాకు నాభార్యకు తప్ప ఇతరులకు తెలియదనుకొన్నాను. గాని అది యేలా ఎగిరిందోగాని పాకాల అంత పాక్కిపోయింది. ఎవరు చూసినా కృతఘున్ని ఇష్టమొచ్చినట్టు ఆడిపోశారు. అంత మంచి వెంకటాచలాన్ని అతని భార్యయే అలాచేసి ఉంటుందని... ఇంక ఎన్నొ ఎన్నా అతనిని గూర్చి గ్రామవాసులు చెప్పక పోయినారు. ఎమైతే యేంగాని అతన్ని గ్రామవాసులందరు కృతఘ్నుడని తేల్చారు.

ఒక నెలగడచిన తర్వా డాక్టరుమండి ఐదువందలు మణిఆర్డద్వార నాకందింది. అందు ఆడబ్బు లక్ష్మమ్మకు నేనుచేసిన సేవకు పంపాడని వాడు వ్రాసాడు కాని నేను దానిని పుచ్చుకొందక మరునాడె ఆ ఐదువందలు వారికే పంపేశాను లక్ష్మమ్మ చనిపోయే ముందు నా భార్య ఆమెకుచేసిన ఉపచారాలకు నా భార్యకు యిల్లు యిచ్చింది. ఇప్పుడా ఐదువందలు తీసుకుంటె నన్ను మీరు కృపఘ్నుడని అనరా!


## చేతిపనుల వర్తక రహస్య బోధిని

50 రూపాయలనుంచి 500 రూపాయల వరకు నెలకు సంపాదించవచ్చును. ఇందు సబ్బు దినుసులు, సెంట్లు, అత్తరు, హేరా యిల్స్, పప్పరమెంటు, వార్నిస్, వర్ణములు, పన్నీరు, పర్బత్తు, ఊదువత్తులు, కర్పూరం, సిరా దినుసులు, గిల్టుయిచ్చే విధము, ఫోటో ఎత్తువిధము, బాణసంచా, మందులు సులభముగా తయారుచేయుపద్ధతులతో 100 పేజీలు గల పెద్ద పుస్తకము వెల రు. 1-8-0, పోస్టు ఖర్చు 10 అణాలు.

## కుట్టుపని స్వబోధిని

కోట్లు, ట్రౌజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టుకొత్తపద్ధతులు డ్రాయింగులతోగలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు ఈ గ్రంథము చూచి సులభముగా నభ్యసించతగినది. ప్రతి దర్జీవారికిని ముఖ్యముగా చేతిలోవుండ వలసిన పుస్తకము. 82 పేజీలు, 40 కొలతలుగల పటములుగల పెద్ద పుస్తకము వెల రు. 1-0-0. పోస్టుఖర్చులు రు. 0-8-0.

# వినోదం బుక్ డిపో,

32, కృష్ణప్పనాయక్ టాంకు వీధి, మదరాసు—1.